# కార్పొరేట్ బార్బర్ షాప్ లను తొలగించి సాంప్రదాయ వృత్తిని రక్షించుకుందాం

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు( శుభోదయం న్యూస్):




కార్పొరేట్ బార్బర్ షాపులను వెళ్లగొట్టి సాంప్రదాయ వృత్తిని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ పోరాడాలని వక్తలు పిలుపునిచ్చారు మంగళవారంపట్టణంలోని మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ నగర్లో గల అంబేద్కర్ ఫంక్షన్ హాల్ నందు క్షవరవృత్తిదారుల సంఘం పట్టణ అధ్యక్షుడు బెలగంటి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సదస్సుకు చేతివృత్తి సంఘాల నాయకులు. దళిత .ప్రజాసంఘాల నాయకులు. రాజకీయ పార్టీల నాయకులు .హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కార్యదర్శి ఎం భాస్కరయ్య మరియు కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ నల్లప్ప. సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద. సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమొక్రసీ జిల్లా నాయకులు సురేష్ . బీఎస్పీ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాసరాజు సంచార జాతుల రాష్ట్ర కార్యదర్శి వై శ్రీనివాసులు. కాటి కాపరుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగ్గిల రమేష్. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు స్వామి దాస్ మాట్లాడుతూ క్షవర వృత్తిదారులు చేస్తున్న ఉద్యమం చాలా న్యాయమైనది ప్రభుత్వాలు ఎన్ని మారిన వృత్తిదారుల బ్రతకలు మారడం లేదు వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం రుణాలు ఇచ్చి ఆదుకోవాల్సింది పోయి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారు పట్టణంలో కార్పొరేట్ సెలూన్ వల్ల సాంప్రదాయ క్షవర పూర్తిదారులు వీధిన పడుతున్న పరిస్థితి ఉంది పట్టణంలో ఎటువంటి పరిశ్రమలు ఉపాధి లేదు ఇక్కడ ఉన్న వారికే పని దొరకక ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్న పరిస్థితి ఉంది ఇటువంటి పరిస్థితుల్లో వృత్తుల్లోకి కార్పొరేట్ శక్తులు రావడానికి స్థానిక ప్రజాప్రతినిధులు కూడా వ్యతిరేకించాల్సిన అవసరం ఉంది అడ్డుకోవాల్సిన అవసరం ఉంది ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు ధులు కార్పొరేట్ మంగళ షాపులను తొలగించి సాంప్రదాయ మంగళ వృత్తిని రక్షించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా నాయకులు దేవేంద్రప్ప . వాల్మీకి సంఘం పట్టణ అధ్యక్షుడు ఎల్లప్ప. ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ సమితి నాయకులు జన్నే మస్తాన్. విశ్వ కర్మ సంఘం పట్టణ అధ్యక్షులు సంపత్ . వై ఎస్సార్ సి పి పట్టణ యువజన సంఘం నాయకులు భాషిద్ మొదలగువారు పాల్గొని ఉద్యమానికి అండగా ఉందామని చెప్పారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి విజయ ప్రసాద్ యాదవ్

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):



మద్దికేర పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల సేవలు మరువలేనివని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం నిర్వాకులు విజయ ప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు మంగళవారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ షష్టి ఉత్సవాల్లో భాగంగా ఆయన పారిశుధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు స్వామి వారి చిత్రపటాన్ని పంపిణీ చేసి వారిని ఘనంగా సన్మానించారు

## ఎంపీ మిధున్ రెడ్డికి బెయిల్ మంజూరు

కనేకల్ మండలం, విలేకరి మాల్యం కిరణ్ కుమార్ (శుభోదయం న్యూస్):



ప్రజల కోసం ఎప్పుడు ముందుంటూ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే రాజంపేట పార్లమెంట్ సభ్యులు శ్రీ మిథున్ రెడ్డి తాజాగా న్యాయపరమైన వ్యవహారమైన కోర్టు ద్వారా బెయిల్ పొందారు నేడు బెంగళూరులో మిథున్ రెడ్డి గారిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ మెట్టు విశ్వనాథ రెడ్డి గారు కలిశారు అనంతరం రాయదుర్గం నియోజకవర్గం ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు.

## శ్రీ దప్పిలమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించిన సొదరి కుటుంబ సభ్యులు....

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో నక్కలగండి గ్రామంలో వెలసిన శ్రీ దప్పిలమ్మ అమ్మవారికి దసరా మహోత్సవ సందర్భంగా సొదరి కుటుంబ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి గజమాలలతో నిమ్మకాయల దండలతో వేప చెట్టు ఆకులతో అమ్మవారికి దండలు సమర్పించి అమ్మవారికి హోమ పూజా కార్యక్రమాలు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

## శ్రీ దుర్గా దేవి అలంకారములో ఈశ్వరి దేవి అమ్మవారు






బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

బద్వేల్ పట్టణంలో కుమ్మరి కోటాలు ప్రాంతంలో వెలసిన శ్రీ ఈశ్వరీ దేవి అమ్మవారి ఆలయంలో దసరా మహోత్సవ సందర్భంగా 8వ రోజు అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకారము లో అమ్మవారు కొలువు తీరడం జరిగింది.. అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు రావడం అమ్మవారి పూజలో పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు పూలదండలతో టెంకాయలు కొట్టి భక్తులు అమ్మవారిని వేడుకోవడం అమ్మవారి సేవలో అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగింది...

## శ్రీ కోడూరు దుర్గాంబాదేవి నవరాత్రుల మహోత్సవాలు





బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం కొత్తపల్లి గ్రామంలో వెలసిన శ్రీ కోడూరు దుర్గమ్మ తల్లి దసరా మహోత్సవాలు అంగరంగ వైభవంగా వేద పండితులు శ్రీ బుజ్జి స్వామి వారి చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు చేయడం జరిగింది... అమ్మవారికి అభిషేకాలు హోమాలు కుంకుమార్చన అలంకారములు ప్రతిరోజు నిర్వహించేవారు అందరికీ తీర్థ ప్రసాదాలు కూడా జరుపబడును. అదేవిధంగా ప్రతిరోజు కోలాటం చెక్కభజన కులుకు భజన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది...

## అమ్మవారి దయ అందరిపై ఉండాలి

: మహేశ్వర్ రెడ్డి సుబ్బమ్మ దంపతులు.

నంద్యాల, రిపోర్టర్ మోహన్(శుభోదయం న్యూస్):



నంద్యాల పట్టణంలోని విశ్వ నగర్ కాలనీలోని సాయిబాబా గుడి ఆవరణం నందు దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారి విగ్రహ ప్రతిమను ప్రతిష్టించారు. ప్రతిరోజు అమ్మవారు ఒక్కొక్క అవతారంలో కమిటీ పెద్దలతో, భక్తులతో పూజలు అందుకుంటూ కొలువుతీరినది. ఈ సందర్భంగా కమిటీ పెద్దలు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు పడి రైతులకి పంటలు బాగా పండాలని, వ్యాపారస్తులు సంతోషంగా ఉండాలని, ప్రతి ఒక్క హిందువు హిందు ధర్మాన్ని పాటించాలని అన్నారు. ప్రతి ఒక్క హిందువు చత్రపతి శివాజీ చరిత్రను గుర్తు చేసుకోవాలని అన్నారు. అమ్మవారికి కమిటీ పెద్దలు, భక్తాదులు అందరూ నియమ పద్ధతులతో చల్లని తల్లికి పూజలు చేయడం జరిగినది. ఈ సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం భక్తాదులందరికి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగినది. భక్తాదులందరు విరివిగా పాల్గొని భోజనాల కార్యక్రమాన్ని దిగ్విజయంగా చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో కమిటీ పెద్దలు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి దేవి అమ్మవారిని దర్శించుకున్న టిడిపి మాజీ పట్టణ అధ్యక్షులు కొంకుల రాంబాబు

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



కడప జిల్లా బద్వేల్ పట్టణంలో శ్రీ వాసవి దేవి అమ్మవారిని మాజీ పట్టణ టిడిపి అధ్యక్షులు డాక్టర్ కొంకుల రాంబాబు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.. అక్కడ గుడి పెద్దల అయినటువంటి కొందరితో మాట్లాడి అమ్మవారి యొక్క విశిష్టత గురించి తెలుసుకొని నిత్యం పూజలు అందుకుంటున్న వాసవి దేవి అమ్మవారికి గజమాలతో సమర్పించి అమ్మవారి పూజ సేవా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది... ఈ కార్యక్రమంలో కొంకుల వెంకటరమణ మోహన్ ఆలయ పెద్దలు మొదలైన వారు పాల్గొన్నారు...

## హెల్మెట్ జర భద్రం బిడ్డ అనే సందేశాత్మక షార్ట్ ఫిల్మ్ ఓపెన్ చేసిన శాసనసభ్యులు

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఆర్ ఆర్ క్రియేషన్ యర్రగుంటుపల్లి వారిచే నిర్మించిన సందేశాత్మక షార్ట్ ఫిల్మ్ ను దసరా శుభాకాంక్షలతో చింతలపూడి ఎమ్మెల్యే సొంగ.రోషన్ కుమార్ చేతుల మీదుగా రిలీజ్ చేయడం జరిగినది. ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యంగా హెల్మెట్ వాడాలని అన్నిటి కంటే ప్రాణం చాల విలువైనదని హెల్మెట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రమాదాలు నివారించాలని పని మీద బయటకు వెళ్లిన ప్రతి ఒక్కరూ ఇంటికి క్షేమంగా తిరిగి రావాలని మీ కుటుంబాలు ఎంతో ఆశతో మీకోసం ఎదురు చూస్తూ ఉంటాయని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని తెలియజేశారు. ఈ హెల్మెట్ షార్ట్ ఫిల్మ్ ద్వారా చిత్ర బృందం చక్కనైన సందేశం తెలియజేశారు ఇక ముందు కూడా మంచి సందేశాత్మక చిత్రాలు నిర్మించాలని ఆశా బావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎ ఏం సి చిదరాల . మధుబాబు టి డి పి నాయకులు గోలి శాంతరెడ్డి చిత్ర కథ.దర్శకుడు ఉమ్మడి. రాజారావు కోటమర్తి రవి ఉమ్మడి శ్రీను చిత్ర బృందం పాల్గొన్నారు

## అడిగిన వెంటనే సమస్యలపై స్పందించిన శాసనసభ్యులు రోషన్ కుమార్

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ఊట సముద్రం పంచాయతీ ఖండ్రిక గూడెం గ్రామం నుంచి సీనియర్ నాయకులు పాముల పాటి నర్సారెడ్డి,అప్పిరెడ్డి నాగు అధ్యక్షతన గ్రామం లో రోడ్ల సమస్య పైన వినతి పత్రం అందించారు, అలాగే సెల్ టవర్ అడిగిన వెంటనే సెక్షన్ చేయడం జరిగిందని, రేషన్ దుకాణం ఏర్పాటు చేస్తామని తెలియజేశారని మరియు పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులు లేరని అలోటు తీర్చమని అడిగిన వెంటనే హిందీ ఉపాధ్యాయ పోస్ట్ కూడా వచ్చేలా కృషిచేసిన శాసనసభ్యులు అలాగే లబ్ధిదారులందరికీ సీఎం ఆర్ ఫ్ చెక్కు కూడా అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రెసిడెంట్ చింత నిప్పుల వెంకట రామకృష్ణ, ఎంపీటీసీ పల్లెల ప్రసాద్ సీనియర్ నాయకులు పెనుమత్స రామరాజు మరియు కార్యకర్తలు పాల్గొని శాసనసభ్యులు కి కృతజ్ఞతలు తెలియజేశారు

## దోర్నాల ప్రేమ సాయి దివ్య మందిరంలో ఘనంగా చండీ హోమం

దోర్నాల మండలం, రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ):



ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం దోర్నాల ప్రేమ సాయి దివ్య మందిరంలో మేడా లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో మంగళవారం చండీ హోమం భక్తిశ్రద్ధలతో భక్తులందరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అనుగ్రహం పొందారు.చండీ హోమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమ సాయి దివ్య మందిరం ప్రెసిడెంట్ మేడా లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ దోర్నాల ప్రేమ సాయి దివ్య మందిరంనకు దోర్నాల వాస్తవ్యులు బట్టు లక్ష్మీనారాయణ రెడ్డి ధర్మపత్ని ప్రవల్లిక కుమారుడు మాధవ రెడ్డి పేరు మీద గ్యాస్ స్టవ్ ను సమర్పించారన్నారు.ఈ కార్యక్రమంలో మహిళ భక్తులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు. సాయిబాబా మందిరమునకు వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాదమును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒంటేరు వెంకట రమణ, బొచ్చు వీరారెడ్డి, సుళ్ళపల్లి రవి, కమిటీ మహిళభక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

